మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తాగునీటి సమస్య రానీయొద్దు

- ముందస్తు చర్యలు తీసుకోవాలి
- అధికారులకు కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం




సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 7 ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు ఎంపి డిఒలు, ఎంపిఒలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో మండలాల వారీగా త్రాగు నీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఎక్కడైనా పైపులైన్ లీకేజీలు, పైప్‌లైన్ డ్యామేజ్‌లను గుర్తించి వెంటనే రిపేర్‌లు చేయాలని, ఆదేశించారు. సిసి కుంట మండలంలో 13 హ్యాబిటేషన్‌లలో వనపర్తి జిల్లా రామన పాడు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాన్ ద్వారా లీకేజి తది తర కారణంగా గ్రిడ్ వాటర్ తక్కువగా వస్తుందని కలెక్టర్ దృష్టికి రాగా, త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. అడ్డాకుల మండలంలో బలీద్‌పల్లి, కన్మనూర్ గ్రామంలో వనపర్తి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాన్ ద్వారా సరిపడా త్రాగు నీరు సరఫరా కావడం లేదని తెలుపగా మే 15లోగా త్రాగు నీటి సరఫరా మెరుగు పరచాలని అన్నారు. మిషన్ భగీరథ వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులు గేట్ వాల్స్, పాత మోటార్ ఏమైనా రిపేర్లు వుంటే చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి నీటి కొరత లేకుండా నీరు అందేలా చూడాలని, మోటార్లు మరమ్మతులు ఉన్నచోట నీటి కొరత లేకుండా ట్యాంకర్లు, బోర్‌వెల్, బావులు వంటివి ఏర్పాట్లు చేయాలని, డిమాండ్ కంటే తక్కువ సప్లై ఉంటే తగిన సప్లై చేయాలని, మే 15వ తేదిలోగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిపేర్లు వంటివి చేయాలని. ఏమైనా ప్రతిపా దనలు వుంటే పంపించాలని వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు వారి రోజు వారి డ్యూటీతో పాటు ఎక్కడ త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని. వేసవిలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డిపిఒ పార్థ సారథి, డిఆర్‌డిఒ నర్సింహులు, మిషన్ భగీరథ గ్రిడ్ ఇన్చార్జి ఈఈ శ్రీనివాస్, ఇంట్రా ఈఈ పుల్లా రావు, ఎంఎస్ఒలు, ఎంపిడి ఒలు, ఎంపిఒలు, ఎఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు

- గ్రామాలలో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా నీరు సరఫరా చేయాలి
- త్వరితగతిన ధాన్యం తరలించాలి
- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- రఘుపతిపేటలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**కల్వకుర్తి, మే7 ప్రభాతవార్త:** జిల్లాలో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేస్తూ సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధ వారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతిపేటలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, లింగసానిపల్లిలో మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ సంపు హౌస్‌ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ముందుగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందని, సిమెంటు ధర మార్కెట్ కనుగుణంగా అందించాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే, ఇంటిని నిర్మించే మేస్త్రీలు అధికంగా డబ్బులు అడిగిన స్థానిక అధికారులు వారితో మాట్లాడాలని లేనియెడల కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించేందుకు మిషన్‌భగీరథ అధికారులు మండల పరిషత్, జిల్లా పరిషత్, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. తాగునీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగు నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. రఘుపతి పేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో -మిగతా4లో..

## నిర్దేశించిన టార్గెట్లను

# గడువులోపు పూర్తి చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు




**నారాయణపేట టౌన్, మే 7 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ అమలుపై జిల్లాలోని ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎవరి పరిధిలో వారికి ఇచ్చిన టార్గెట్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. టార్గెట్లను 100 పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మద్దూరు -మిగతా4లో..

# శ్రీరంగాపూర్‌లో ప్రాథమిక చికిత్స కేంద్రాలు సీజ్

**శ్రీరంగాపూర్, మే 7 ప్రభాతవార్త:** జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు, ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా బృందం (రవికుమార్ డిఇఎంఒ), అశోక్ ఎంపిహెచ్ ఇఒ, నర్సింగా రావు ఎంపిహెచ్‌ఎస్, కెఎం సుధాకర్, సీనియర్ అసిస్టెంట్) శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. శ్రీరంగాపూర్‌లో అర్హతలకు మించి వైద్యం చేస్తున్న రెండు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేయడం జరిగింది.



ప్రాథమిక చికిత్స కేంద్రాలు సీజ్ చేస్తున్న దృశ్యం

# ఐదవ శక్తిపీఠాన్ని దర్శించుకున్న అద్దంకి దయాకర్



ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను సత్కరించిన మాల మహానాడు నాయకులు

**అలంపూర్ మే 7 ప్రభాతవార్త:** శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీజోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కుటుంబ సమేతంగా ఆలయాలలో పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి ఆలయాల విశిష్టతల గురించి తెలిపారు. ఉన్న ప్రాంతం అల్లంపూర్ పుణ్యక్షేత్రం అని ఆలయ అర్చకులు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా వీరాజల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆలయ అధికారులకు తెలిపారు. ఇంత పవిత్రమైన పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయడం మనందరి బాధ్యతఅని అన్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని త్వరలోనే ఆలయానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. కృష్ణ తుంగభద్ర రెండు నదుల మధ్య ఉన్న ఈ పుణ్యక్షేత్రం ఎంతో పవిత్రతతో కూడుకున్నదని ప్రతిరోజు వేలాదిమంది భక్తులు అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్సీ దంపతులకు సన్మానించారు. పూజల అనంతరం మాలమహానాడు నాయకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు ఘనంగా సత్కరించి ఆయనకు సమస్యలను వివరించారు. మాల మహానాడు జిల్లా నాయకులు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్, పర్వ, రజిని బాబు, బుచ్చన్న, మాజీ సర్పంచ్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, మే7 ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం పై సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ప్రజలు దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికన్‌గునియా, డయేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు వారంలో రెండు రోజులు డ్రైడే పాటించడం, ఫాగ్ మిషన్లు సిద్ధం చేసుకోవడం, జ్వరం సర్వే, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవడం వంటివి ముందస్తుగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన మిషన్ మధుమేహం పై సమీక్షిస్తూ జిల్లాలో గుర్తించిన 19,643 మంది డయాబెటిస్ రోగులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి హెచ్‌బి ఎ.1 సి రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దానితోపాటు వారికి అవసరమైన ఎల్‌ఎఫ్‌టి, సిబిపి వంటి పరీక్షలు నిర్వహించి రోగి పూర్తి బయోడేటాను గూగుల్ షీట్‌లో నమోదు చేయాల్సిందిగా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్రరావును ఆదేశించారు. అదేవిధంగా మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తించే విధంగా ఏఎన్‌యం, స్టాఫ్ నర్స్‌లకు శిక్షణ ఇచ్చి జిల్లాలో 30 సంవత్సరాల వయస్సు పైబడిన మహిళలకు పరీక్షించే విధంగా కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్‌బిఎస్‌కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించే వైద్య పరీక్షలు వాటి పూర్తి వివరాలు గూగుల్ షీట్‌లో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏఎన్‌సి నమోదు, ప్రసవాలపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 715 సాధారణ ప్రసవాలు జరగటంపై వైద్య సిబ్బందిని అభినందించారు. ఇది చాలా గొప్ప ముందడుగు అని, దీనిని ఇదేవిధంగాకొనసాగించాలని సూచించారు. దీనివల్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను అరికట్టడమే కాకుండా పట్టణంలోని మాతా, శిశు ఆరోగ్య కేంద్రంపై భారంతగ్గించిన వారవు తారన్నారు. గ్రామాల్లో గర్భిణులకు సమయానికి ఎఎన్‌సి నమోదు చేయడం, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖ ప్రసవాలు చేసే విధంగా గర్భిణీలు వారి కుటుంబ సభ్యులకు విశ్వాసాన్ని నెలకొల్పాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, డా. మంజుల పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరిగేవిధంగా చూడాలి : జిల్లా కలెక్టర్



వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మే 7 ప్రభాతవార్త:** వరిధాన్యం సరసమైన సగటు నాణ్యత (ఎఫ్‌ఎక్యూ) నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు జరిగేవిధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కొనుగోలు కేంద్రాలు సందర్శించినప్పుడు చాలా చోట్ల వరిలో తాలు, మట్టి, గడ్డి ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లు ఇవ్వకుంటే మిల్లర్లు తీసుకోడానికి ఇష్టపడరని అదేవిధంగా వారికి ఇచ్చిన వడ్ల నుండి నాణ్యమైన బియ్యం సేకరించాల్సి ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఎఈఒలు ఖచ్చితంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి వడ్లలో గడ్డి, తాలు, మట్టి లేకుండా సరైన తేమతో కూడిన వడ్లు కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించాలన్నారు. వడ్లను తూర్పు పట్టి, ఎండబెట్టి ఇచ్చేవిధంగా రైతులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్‌ఎ క్యూ ప్రమాణాలతో ఇచ్చిన వడ్లను మిల్లర్లు సకాలంలో దించుకోకున్నా, లేక తరుగు పేరుతో కోతలు విధించిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇవ్వాల్సిన బాధ్యత రైతులు, వ్యవసాయ అధికారుల పై ఉందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, వ్యవసాయ మండల, క్లస్టర్ అధికారులు తదితరులు విసి లో పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- బెట్టింగ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

-వివరాలు 2లో..



అయ్యవారిపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# ధన్వాడ బిజెపిలో అసంతృప్తి సెగలు

- నాయకుల తీరుపై కార్యకర్తల ఆవేదన

-వివరాలు 3లో..



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



కొరటికల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రమీల

**ఉప్పునుంతల, మే 7 ప్రభాతవార్త:** స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరప సంఘం, ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసీల్దార్ ప్రమీల పరిశీలించారు. మండల పరిధిలోని పెనిమిళ్ళ, వెల్టూర్ ,కొరటికల్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ప్రమీల సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు రాగానే వెనువెంటనే తూకం చేయాలని కేంద్రాల ఇంఛార్జ్ లకు సూచించారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. వరి ధాన్య కొనుగోలు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. మండల రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల వరి ధాన్యం పాడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మక్తల్‌లో మిన్నంటిన సంబరాలు



**మక్తల్, మే 7 ప్రభాతవార్త :** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాకిస్తాన్ భూభాగంలోకి భారత ఆర్మీ దళాలు చొరబడి తొమ్మిది ఉగ్రవాద సంస్థలపై భీకర దాడులు జరిపి ఉగ్రవాదులను తుద ముట్టించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మక్తల్ పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కూడా దాన్ని అంతం చేసే వరకు భారత ఆర్మీకి ప్రతి ఒక్క పౌరుడుగా తోడ్పాటును అందించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్,నాయకులు గొల్లపల్లి నారాయణ, గుంతలి రవి, గోవర్ధన్, కట్ట వెంకటేష్, ఫయాజ్, శాలం,రహీం పటేల్, వాకిటి శ్యామ్, కావలి రాజేందర్ పాల్గొన్నారు.

## అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం



అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం చేస్తున్న బాద్మి శ్రీనివాసులు

**మల్దకల్ మే 7 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు బాద్మి శ్రీనివాసులు, మండల అధ్య ఇల్లూరు నాగరాజు, ఆధ్వర్యంలో అర్చకులు రవి ,అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన నివేదన మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలంలోని ఆర్యవైశ్య సోదర,సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సమాచార హక్కు చట్టం ఆక్టివిటీస్ ఫోరం అధ్యక్షుడిగా రేకులపాటి భూపతిరెడ్డి

**భూత్పూర్,మే7,ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం ఆక్టివిటీస్ ఫోరం భూత్పూర్ మండల అధ్యక్షుడిగా భూత్పూర్ మండలం భట్టుపల్లికి చెందిన రేకులపాటి భూపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల గణేష్‌నుంచి జారీ అయిన నియామకపు పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు మంగరాయి వెంకటేష్ రేకులపాటికి అందజేశారు.అధ్యక్షుడిగా రేకులపాటి భూపతిరెడ్డి భూత్పూర్ మండలంలో ఆర్టీఐ చట్టం అమలు ఆక్టివిటీస్ తీరును ఎప్పటికప్పుడు ఫోరం అధ్యక్షుడు పర్యవేక్షిస్తారు.ఈ సందర్భంగా ఫోరంకు నూతనంగా ఎన్నికైన రేకులపాటి భూపతిరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల వివరాలు అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులతో సమన్వయంతో ఉంటూ ఎప్ప టికప్పుడు వారితో సంప్రదింపులు జరుపుతూ ఆర్టీఐ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేసేందుకు కృషిచేస్తానని ఫోరం భూత్పూర్ మండల శాఖ నూతన అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి అన్నారు.తనకు ఆర్టీఐ ఆక్టివిటీస్ ఫోరం అధ్యక్షుడి పదవి దక్కడంలో తన వంతు సహకారం అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇతర నాయకులకు ఫోరం నూతన అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం



ప్రత్యేక హోమ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 7 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో శ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో సుప్రభాత సేవ వీరబ్రహ్మేంద్ర స్వాములకు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దండ గ్రామ మాజీ సర్పంచి యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్‌లు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోకంలో జరిగేది, జరగబోయేది, కాలజ్ఞానంలో వివరించారని స్వాములవారు చెప్పిన విధంగానే జరుగుతున్నాయన్నారు. భక్తితోనే ముక్తి లభిస్తుందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వబ్రాహ్మణులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్యచారి, మిర్యాల రాజయ్య, పద్మమ్మ, జంగాచారి, పాండుచారి, గెల్వలాచారి, వెల్దండఅంజయ్య చారి,రామాచారి,రాఘవులుచారి,వెంకటాచారి,రామకృష్ణ, శ్రీశైలంచారి, శ్రీనివాసులు,చెన్నయ్య, పురుషోత్తంచారి, కనకయ్యచారి, సత్యనారాయణ చారి, జగన్‌చారి, ప్రసాద్‌చారి, రాజుచారి, నాయకులు జూలూరు బాలస్వామి, నాగయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అపరచిత వ్యక్తులను నమ్మకూడదు : ఎస్ఐ



**వెల్దండ, మే 07 ప్రభాతవార్త:** అపరిచిత వ్యక్తులు చెప్పే మాయమాటలను ఎట్టి పరిస్థితులలో నమ్మి మోసపోవద్దని ఎస్ఐ.కురుమూర్తి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో సైబర్ జాగ్రత్త దివాస్ లో భాగంగా బుధవారం ఎస్సై కురుమూర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలు కాకూడదని, సెల్ ఫోన్లలో అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలకు ఎట్టి పరిస్థితులలో లొంగకూడదని, వారు అడిగే బ్యాంక్ ఖాతా, ఓటీపీ నెంబర్లను ఎట్టి పరిస్థితులలో వారికి చెప్పకూడదన్నారు. ఎందరో ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి నిండు జీవితాలను వదులుకున్నారని, మొబైల్ ఫోనులకు బానిసలు కాకూడదని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల పోలీస్ ఇబ్బంది ఉన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

◆ బెట్టింగ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ◆ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అయ్యవారిపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు,మే 7 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్యవారిపల్లె గ్రామంలో అయ్యవారిపల్లి ప్రిమియర్ లీగ్‌ను యువకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల అధ్యక్షులు వనం రాములు,దిలీప్ రెడ్డి, ముఖ్య నాయకులు జగన్నాధం నాయుడు, కర్రెస్వామి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సాయి, ఎల్లారెడ్డి, స్టార్ రైమ్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, చిట్యాల రాము, మజీద్,హర్షవర్ధన్‌రెడ్డి, సత్య రెడ్డి, నాగరాజు, కొండల్, వీరస్వామి, సొప్పరి బీచుపల్లి రాజశేఖర్ గౌడ్, అంజి, కర్ణాచారి, గుణసాగర్, కురుమూర్తి, సాయి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడతా : మాజీ మంత్రి



బాధితులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

**పెబ్బేరు, మే 7 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కొత్తసుగూర్ గ్రామంలో ఇటీవల కరెంటు షాక్‌కి గురై ముంత సునీత చనిపోయింది. తన భర్త ముంత రాజు ఆయన భార్య క్రియాశీలకంగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ సభ్యత్వం ఉన్నందున మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును వారి ఇంటికి వెళ్ళి,కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు ఆపద వస్తే అర నిముషములో వాలిపోతాను అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు.అన్నింటికంటే పేద కార్యకర్తలకు ప్రమాదం జరిగి చనిపోతే రూ. 2లక్షల భీమా ఇచ్చి కెసిఆర్ అదుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు 24 గంటలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్‌రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు, దిలీప్ రెడ్డి, ముఖ్య నాయకులు, కర్రేస్వామి, పెద్దింటివెంకటేష్, రాజశేఖర్, సాయి,ఎల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, చిట్యాల రాము, మజీద్, జూదం వెంకటేష్, హర్షవర్ధన్ రెడ్డి, సత్య రెడ్డి, నాగరాజు,కొండల్ వీరస్వామి,రాంబాబు, జయన్న,హనుమన్న ,రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



**గద్వాల, మే 7,ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య,పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.గద్వాల్ లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్ ని గద్వాల ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను మానసికంగా,శారీరకంగా హార్స్ రైడింగ్ వంటి ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్టమొదటి సారిగా రోబోటిక్స్,ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రోగ్రామ్స్‌ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బాబు నాయుడు, బీచుపల్లి, ప్రదీప్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్‌ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కన ప్రిన్సిపల్స్ రత్నం,రియాజ్, నాయకులు కేశవ్‌రెడ్డి, రంజిత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

\- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఈవియం గోదాము భద్రతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మే 7 ప్రభాతవార్త:** ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవియం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం ఆర్డీవో కార్యాలయ సముదాయంలో ఉన్న ఈవియం గోదాము భద్రతను పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్‌రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్‌నాయక్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థి విద్యాభివృద్ధికి ఆర్థిక సాయం



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన పేద విద్యార్థినీ విద్యాభివృద్ధికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం అమ్మాయికి ఆర్థిక సమస్యల కారణంతో చదువుకు ఇబ్బందులు తలెత్తడంతో విద్యార్థినీ విద్యాభివృద్ధికి వాసవి క్లబ్ అండగా నిలిచి ఆర్థికసహాయం అందించారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు బాదం రాఘవేందర్, కార్యదర్శి కోటేశ్వర్, వైస్ గవర్నర్ కలిమిచెర్ల రమేష్, చిగుళ్లపల్లి శ్రీధర్, గోపాల్, గంధం ప్రసాద్,నరసింహులు గుప్తా, అశోక్, శ్రీనివాస్, తిరుపతయ్య వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్షుడు బాదం రాఘవేందర్ చెప్పారు.

## ఘనంగా అథ్లెటిక్స్ దినోత్సవం

**మక్తల్, మే7 ప్రభాతవార్త:** ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మక్తల్ పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి మక్తల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అథ్లెటిక్స్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న 60 మంది బాలబాలికలకు విశ్రాంత పీఈటి బి.గోపాలం తన సొంత ఖర్చుతో సమకూర్చిన దాదాపు రూ.20వేలు విలువ గల క్రీడా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కోచ్‌లు రాఘవేందర్, రమేష్ కుమార్, భీమ్‌రెడ్డి, క్రీడాకారులుమధుప్రియ, మహేశ్వరి, గౌతమ్, వెంకటేష్, సమత, అంజలి తదితరులు పాల్గొన్నారు.




అథ్లెటిక్ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## రాజీవ్ యువ వికాసంపై మైనార్టీలకు ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల, మే 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా మైనార్టీలకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రాజీవ్ యువవికాసం స్కీం కోసం దరఖాస్తులు చేసుకున్న 46 మంది 46 మంది మైనారిటీలు హాజరైనట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ వివరించారు. ఇంటర్వ్యూలకు ఎంపీడీఓ మోహన్ లాల్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, టిజిబివి బ్రాంచ్ ఉప్పునుంతల, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ అచ్చంపేట బ్యాంక్ అధికారులు హాజరైనట్లు ఎంపీడీఓ మోహన్ లాల్ తెలిపారు. నేడు గురువారం ఉదయం 10.30 గం.లకుఎస్టీ కార్పొరేషన్ కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ, యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

## దిగుడుమెట్లపై రేకుల షెడ్డు ఏర్పాటుకు భూమి పూజ



రేకుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దేవస్థానం చైర్మన్

**చిన్నచింతకుంట, మే 7 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానంలోని దిగుడుమెట్లపై దాతల సహకారంతో 300 ఫీట్స్ రేకుల షెడ్డు ఏర్పాటుకు గాను బుధవారం దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ రేకుల షెడ్డు ఏర్పాటు గాను ముందుకు వచ్చిన దాతలు నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన దిండు రాజవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ పట్టణానికి చెందిన ముక్కెర మధుసూదన్‌లు కలిసి ఈ షెడ్డు నిర్మాణానికి ముందుకొచ్చారు. దాతల సహకారంతో దేవస్థాన అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలని దేవస్థాన చైర్మన్ కోరారు. రాబోయే రోజుల్లో దిగుడుమెట్లపై భక్తులకు ఇబ్బందులు తొలగనున్నాయని ఆయన తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, వెంకటేశ్వర్లు ,ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుత దాడిలో మేక మృతి

**గండీడ్ మే 7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో పగిడియాల గ్రామ శివారులోని చింతగుట్ట ప్రాంతంలో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తూ పాకలో కట్టేసిన మేకలపై దాడి చేసింది. దీంతో ఒక మేక మృతి చెందింది. పగిడి యాల గ్రామానికి చెందిన (మేకల యజమాని)కావలి వెంకటయ్య తన మేకలను చింతగట్టు ప్రాంతంలోని తనపొలం దగ్గర పాకలో రోజు మాదిరిగా మంగళవారం రాత్రి కట్టేసిఇంటికి చేరుకున్నాడు.రోజువారీగా బుధవారం ఉదయం 6 గంటలకు పొలం దగ్గరికి వెళ్లి మేకలను చూసి తిరిగి 7 గంటలలోపు ఇంటికి వచ్చాడు. మళ్లీ అతడు యధావిధిగా 10గంటలకు మేకలను మేతకోసం తీసుకువెళ్లాలని పొలం దగ్గరికి వచ్చిచూడగా పాకలో కట్టేసిన రెండు మేకలపై చిరుత దాడి చేసి ఒక మేకను కొరికి చంపినట్లు బాధితుడు తెలిపారు. మృతిచెందిన మేకను పోస్టుమార్టంచేయించి రిపోర్ట్ తీసుకోవాలని బాధితునికిఅటవీశాఖ సిబ్బంది తెలిపినట్లు బాధితుడు తెలిపారు.

**చిరుత సంచారంతో భయాందోళనలో ప్రజలు:** గండీడ్ మండలంలోని కొండాపూర్, మన్సూర్ పల్లి, జంగం రెడ్డిపల్లి, పగిడియాల్ తదితర గ్రామాల శివార్లలో గతంలో చిరుత సంచరించినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. గతంలో కూడా ఆవులపై చిరుత దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా పలు గ్రామాల్లో రైతులు రాత్రిపూట పొలాల దగ్గరకు వెళ్లడానికి భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో తిరుగుతున్న చిరుతను ఫారెస్ట్ అధికారులు బంధించి తమకు రక్షణ కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిది

◆కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్

**రాజాపూర్, మే 7 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాల దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. పహాల్గాం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశ మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తుచేశారు.ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో తమదైన శైలిలో దాడులు చేయడం ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాటపటిమా దేశ ప్రజలకు గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు కత్తెర కృష్ణయ్య యాదవ్ పేర్కొన్నారు.

## ఆర్ఎంపీలు మితిమీరిన వైద్యం చేస్తే చర్యలు తప్పవు

◆ జిల్ల వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు

**పెబ్బేరు, మే 7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో జిల్ల వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రస్తుతం ఆర్ఎంపీ డాక్టర్ల క్లినిక్‌లలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాబృందం రవికుమార్,మాస్క మీడియా, అశోక్ ఎంపి హెచ్ ఈనర్సింగరావు ఎంపిహెచ్ఎస్, కేయం. మధుకర్ సీనియర్ అసిస్టెంట్ పెబ్బేరు2, సూగురులో 4 ఆర్ఎంపీలపై తనిఖీలు నిర్వహించటం జరిగింది. అధికారులు మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు మితిమీరిన వైద్యం చేయరాదని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయరాదని, గ్లూకోజ్ బాటిల్ పెట్టరాదని, స్థాయికి తగ్గ వైద్యం చేయాలని చట్ట విరుద్ధానికి వ్యతిరేకంగా ఎవరు వైద్యం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వడ్ల కొనుగోలులో ప్రభుత్వం విఫలం

◆ బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప

**కృష్ణ, మే7 ప్రభాతవార్త:** రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో లేక,పండించిన ధాన్యం అమ్మటానికి మిలర్ల నుండి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రైతులు గన్ని బస్తాల కోసం రోడ్లెక్కే పరిస్థితి రావడం అత్యంత దారుణమన్నారు. క్రిష్ణ, మాగనూర్ బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప అన్నారు. ఒక పక్క రైతులు పండించిన పంటలను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే కనీసం సమస్యను పరిష్కరించే ధ్యాస ప్రజాపాలన ఎమ్మెల్యేకు,అధికారులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్లప్పుడే రైతులు,ప్రజలుగుర్తొస్తరా అంటూ ప్రశ్నించారు. ప్రజల పాలన అంటూ నిరంతరం ఆర్భాటాలు చేయడం తప్ప ప్రజా, రైతు సమస్యలు పరిష్కరించే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. తక్షణమే రైతులకు గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచి, రైతులను ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకొని వడ్ల లోడ్‌లను దించుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు


**శ్రీరంగాపూర్, మే 7 ప్రభాత వార్త:** శ్రీరంగాపూర్ కంబాల పురం మధ్యలో లారీ బైకు ఎదురెదురుగా ఢీకొట్టడం జరిగింది. బైక్ మీద వస్తున్న వీపనగండ్లకు చెందిన వడ్డే తిరు పతయ్యకు గాయా లయ్యాయి. అతడిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**నవాబుపేట, మే7 ప్రభాతవార్త:** కరెంటు షాక్‌తో వ్యక్తి మరణించిన ఘటన మండల పరిధిలోని కామారం శివారులో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సిద్దోటం గ్రామానికి చెందిన కోసిగి వెంకటయ్య తండ్రి కురుమయ్య గత నాలుగు సంవత్సరాల నుండి కామారం గ్రామానికి చెందిన హర్షవర్ధన్ రెడ్డి,మామిడి తోటలో పనిచేస్తూ ఉండేవాడు.సోమవారం యధావిధిగా పనులకు వెళ్లిన వెంకటయ్య చీకటైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురై వెతికినా దొరకలేదు. బుధవారం ఉదయం అందాజ ఆరు గంటల సమయంలో మామిడి తోట సమీపంలో గల ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు కరెంట్ షాక్ తగిలి పడివున్న వెంకటయ్యను పాశం వెంకటయ్య చూసి అతని కుమారునికి ఫోన్లో తెలపగా కుటుంబ సభ్యులు హుటాహుటిన వెళ్లి చూడగా కరెంట్ షాక్ తగిలి చనిపోవడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ధన్వాడలో గాంధీ విగ్రహం ఏర్పాటుకై తహసీల్దారుకు వినతి

**ధన్వాడ, మే 7 ప్రభాతవార్త:** ధన్వాడలోని గాంధీనగర్లో గాంధీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గాంధీనగర్ వాసులు బుధవారం తహశీల్దార్ సింధుజకు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, కురుమూర్తి నవీన్ కుమార్, గోవర్ధన్ గౌడ్, నర్వ రవి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.





# ధన్వాడ బిజెపిలో అసంతృప్తి సెగలు

■నాయకుల తీరుపై కార్యకర్తల ఆవేదన

**ధన్వాడ, మే7 ప్రభాతవార్త:** ధన్వాడ బిజెపిలో గత కొన్ని నెలల నుంచి అసంతృత్తులు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. మండల పార్టీ అధ్యక్షుని ఎన్నిక తర్వాత కొన్ని పరిణామాలు చూస్తే పార్టీలో తీవ్ర అసంతృప్తులు కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. దీనికి తోడుగా పార్టీకి కరుడుగట్టిన నాయకులుగా, కార్యకర్తలుగా ఉంటున్న వారే పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెట్టడం, రాజీనామాలు చేయడం, బిజెపికి వ్యతిరేకంగా వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చే వార్తలను పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో షేర్ చేయడం చూస్తుంటే పార్టీ నాయకులపై ఎంత వ్యతిరేకత ఉందో ఇట్టే అర్థమవుతుంది. మండల పార్టీ అధ్యక్ష ఎన్నిక పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీకి చెందిన ఓ నాయకుడు రాజీనామా చేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం అయింది. అదేవిధంగా మండల పార్టీ విషయంలోనే మరో నాయకుడు పార్టీకి సంబంధించిన వ్యతిరేక వార్తలను పోస్ట్ చేయడం జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారాలను చూస్తుంటే స్థానికంగా ఉన్న బిజెపి నాయకుల తీరు పట్ల పార్టీ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. దీనికి తోడుగా పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఇది ఇలా ఉండగా బిజెపి ఎంపీ డీకే అరుణ గెలుపుతో పాటుగా స్థానికంగా జరిగే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసంఎంతో కష్టపడి పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం న్యాయం జరగడంలేదని పార్టీ కార్యకర్తలు బయట విమర్శలు చేస్తున్నారు. పార్టీ నాయకుల గెలుపు కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. ఎంపీగా బిజెపి చెందిన వారే ఉన్నప్పటికీ ఏ పనులు జరగడంలేదని, పార్టీ కార్యకర్తలకు ఇండ్లతో పాటు తదితర ప్రభుత్వ పథకాలు ఏమాత్రం అందడం లేదని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయం పలుమార్లు పార్టీ కార్యకర్తలు నాయకులకు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోనందువల్లే కార్యకర్తలు సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది పార్టీ పరంగా పోటీ చేసిన నాయకుల గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు అన్యాయమే జరుగుతుందని వచ్చేవి స్థానిక ఎన్నికలే, కావున ఈ ఎన్నికల్లో మేము ఏంటో చూపిస్తామన్నట్లుగా కార్యకర్తలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ కార్యకర్తల అసంతృప్తి ప్రచారం చూస్తుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో దెబ్బ కొట్టవొచ్చని ప్రచారం జోరు అందుకుంది.

**బిజెపిలో అసంతృప్తి సెగలు...**పార్టీ నాయకుల తీరు పట్ల కార్యకర్తల ఆవేదనగా ఉన్నారు. ధన్వాడ బిజెపిలో జరుగుతున్న కొన్ని పరిణామాలపై అక్కడక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ముఖ్య నాయకులను దెబ్బకొట్టాలన్న కసితో కార్యకర్తలు ఉండటం పట్ల ఏం జరగబోతుందో అనే చర్చ వినిపిస్తుంది. ఈ ప్రచారం నిజమే అయితే రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే నాయకులకు దెబ్బ తప్పదని విశ్లేషకులు అంటున్నారు. ఏదేమైనప్పటికీ ధన్వాడలో మాత్రం బిజెపిలో అసంతృప్తి సెగలు రోజురోజుకి పెరుగుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న జిల్లాలో ఎంపీగా గెలిచిన బిజెపి జోరుగా ఉన్నప్పటికీ ధన్వాడలో పరిస్థితి చూస్తే ఆ పార్టీ నాయకులకు స్థానిక ఎన్నికల్లో పోటీపై సందిగ్ధంలో పడ్డట్టు ప్రచారం జరుగుతుంది.

## క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి కలెక్టర్‌ను ఆహ్వానించిన సేవా భారతి సభ్యులు



కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, మే 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఈ నెల 9 న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణా శిభిరం ప్రారంభ కార్యక్రమానికి బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో హెచ్ఎస్‌సిఏ నిర్వహించే వేసవి క్రికెట్ శిక్షణ శిభిరంలో 9 నుండి 23 సంవత్సరాల వయసున్న బాల బాలికలు నమోదు చేసుకోవాలని డివైఎస్ఓ వెంకటేశ్వర శెట్టి తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సేవా భారతి పాలమూరు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యులు రమణ తెలిపారు. ఈ శిబిరం మే 9న మినీ స్టేడియం నారాయణపేటలో క్రీడాకారులకు నెట్స్,జంబుకిట్స్ ,ఫిట్నెస్ సామాగ్రితో పాటు ప్రతిరోజు అరటిపళ్ళు ,బిస్కెట్లు సమకూరుస్తున్నట్లు కమిటీ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉమ్మడి జిల్లా స్థాయి 2డే లీగ్ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉన్నట్లు అదేవిధంగా జూన్25న నిర్వహించే హెచ్‌సిఏలీగ్ పోటీలకు ఎంపిక చేస్తారు.ఈ సదవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతిభ గల క్రికెట్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్ పాల్గొంటారని రమణ తెలిపారు. కలెక్టర్‌ను ఆహ్వానించిన వారిలో సేవాభారతి సభ్యులు డా.కృష్ణారెడ్డి, రామ్‌చందర్, అశోక్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## జానకి రాములుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



రైతు ఆత్మహత్యలపై రాసిన పుస్తకాన్ని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌కు అందజేస్తున్న దృశ్యం

**చిన్న చింతకుంట, మే7 ప్రభాతవార్త :** మండలంలోని బండర్ పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం నేపథ్యం కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నర్సిములు, జయమ్మల కుమారుడు జానకి రాములుకు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించింది. పిహెచ్.డి ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో పరిశోధన విద్యార్థిగా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం పర్యవేక్షణలో (ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా పనిచేస్తున్నారు) పీహెచ్‌డి పరిశోధనను ఎ సోషియో, ఎకనమిక్ ఎనాలిసిస్ ఆఫ్ ఫార్మర్స్ సూసైడ్స్ ఇన్ తెలంగాణ( తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు సామాజిక ,ఆర్థిక విశ్లేషణ) అనే అంశంపై పూర్తి చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. మహబూబ్ నగర్ జిల్లాలో ఒక మారుమూల పల్లెటూరులో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అంచెలంచెలుగా ఎదుగుతూ పిహెచ్‌డి పూర్తి చేసిన జానకిరాములును పలువురు అభినందిస్తున్నారు. చిన్నప్పటినుండే చురుకుగా ఉంటూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలలో మొదటి ర్యాంకు పోస్టు గ్రాడ్యుయేట్ (పిజి) ప్రవేశపరీక్షలో అర్థశాస్త్రంలో యూనివర్సిటీ మొదటిర్యాంకు సాధించాడని ఆయన మిత్రులు తెలిపారు. ఇంతటితో ఆగకుండా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జానకిరాములు మాట్లాడుతూ డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని స్వతహాగాతాను వ్యవసాయ కుటుంబం నుండి రావడం వల్ల రైతుల ఆత్మహత్యలపై తన పరిశోధన చాలా సుళువుగా చేయగలిగానని తెలిపారు. ఎన్ని ఆవరోదాలు ఎదురైనా లెక్క చేయకుండా నేటి యువత భారత రాజ్యాంగం అందించిన రాజకీయ,సామాజిక, ఆర్థిక, ఆధునికసాంకేతిక, విద్యా ఫలాలను అందిపుచ్చుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ఉన్నత స్థాయిలోకి ఎదగాలనికోరుకుంటున్నానని తెలిపారు. జానకిరామ్ అత్యున్నత డాక్టరేట్ సాధించడం పట్ల పలువురుఅధ్యాపకులు, గ్రామస్తులు ,మిత్రులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తన పరిశోధనకు ప్రొఫెసర్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులతో పాటు తన భార్య పల్లవి సహకారం ఉందని డాక్టరేట్ గ్రహీత జానకిరాములు తెలిపారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



**భూత్పూర్,మే 7,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ మున్సిపల్ వార్డుల్లో పలు అభివృద్ధి పనుల్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ బుధవారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మతో కలిసి ప్రారంభించారు.పట్టణంలోని అమిస్తాపూర్ ఐదో వార్డులో ఇంటర్నల్ రోడ్లు,డ్రైనేజి పనులను లిక్కి నవీన్‌గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కెంద్యాల మశ్చేందర్, అఫ్రోజ్,చెన్నమ్మ,కోరె పవన్,శివరాములు,రాము తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వాసవీమాత జన్మదినమహోత్సవం



అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున వైభవోపేతంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలను దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు, గీతాపారాయణం, వాసవి మాత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణము, అమ్మవారి పల్లకి సేవ, మహిళలచే సామూహిక కుంకుమార్చన, అమ్మవారి డోలరహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలలు, ఆర్యవైశ్య సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంగళహారతి, అనంతరం తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ, మండల సంఘం నాయకులు, అనుబంధ సంఘాలు వాసవి క్లబ్, ఆవోప, మహిళా సంఘం నాయకులు, నాయకురాలు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**కల్వకుర్తి, మే 7 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌లు, విద్యార్థులు రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ త్రివేణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువగా వాడవద్దు అని, దాని వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. మట్టి, పర్యావరణం, నీటి కాలుష్యం వల్ల ప్రజా ఆరోగ్య పై జరిగే నష్టం గురించి వివరించారు. మరో శాస్త్రవేత్త స్వరూప రాణి మాట్లాడుతూ పంట మార్పిడి,సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు. పిహెచ్‌డి విద్యార్థి సురేందర్ మాట్లాడుతూ పత్తి, వరి పంట మెళకువలు, లింగాష్టక సేద్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక, హర్టికల్చర్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతీ విజయ్ కుమార్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

**ధన్వాడ, మే 7 ప్రభాతవార్త :** ధన్వాడలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ఇప్పటికి రెండేళ్లు గడుస్తున్నా అట్టి డబ్బులు ఇప్పటికి రాలేదని అందుకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ బుధవారం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ధన్వాడలో అంజన్న సిమెంట్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేసి అభివృద్ధి ప్రదాతగా నిలిచారని. కానీ ప్రభుత్వం ఇప్పటికి బిల్లులు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని వికలాంగుల సంగం నాయకులు కోరారు. కెంచె రంగయ్య, పెంటప్ప, అశ్విని లక్ష్మయ్య, నీలప్పతో పాటుగా పలువురు పాల్గొని వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## వృద్ధులు,దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రతి నెల మొదటి బుధవారం ప్రత్యేక ప్రజావాణి
- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే7 ప్రభాతవార్త:** వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో మొదటిసారిగా వృద్ధులు, దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రతినెలా మొదటి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణిలో తమ తమ సమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. తమ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె అక్కడి అధికారులను ఆదేశించారు. ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో 38 మంది అర్జీలను ఆమె స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి సమాలోచనలు చేశారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జోజప్ప, నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఎల్డీయం భాస్కర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబీషన్ అధికారి నర్సింహారెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు నాగభూషణం, బాలయ్య, మనోహర్ రావు,రాజసింహుడు,తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

- డీఎస్పీ నల్లపు లింగయ్య



చెక్‌పోస్టు వద్ద పర్యవేక్షిస్తున్న డీఎస్పీ లింగయ్య

**నారాయణపేట టౌన్, మే7 ప్రభాతవార్త:** రబీ సీజన్లో నారాయణపేట జిల్లాలోకి పొరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం ఆరు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెక్‌పోస్టు దగ్గర పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీలింగయ్య తెలిపారు.బుధవారం సాయంత్రం నారాయణపేట జలాల్పూర్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేయు విధానాన్ని, రిజిస్టర్‌ను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చెక్ పోస్టల దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపేయాలని సూచించారు. చెక్‌పోస్టు దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉంటూ వేసవికాలంలో ఎండలు బాగా ఉన్నందున ఎండల నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తరచుగా నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని లోకల్ పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం

- యూత్ అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్



ప్రమాణ స్వీకారం చేసిన ఆర్యవైశ్య నూతన కమిటీ సభ్యులు

**పెబ్బేరు, మే 7 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం గత నెల 13న ఓటింగ్ పద్ధతిలో ఎన్నికైన పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎన్.రాజశేఖర్,గౌరవ అధ్యక్షుడిగా ఇటుకూరి బుచ్చయ్య శెట్టి,ఉపాధ్యక్షులుగాడి.శంకర్, కె.విజయ్‌కుమార్, అడిషనల్ జనరల్‌సెక్రటరీలుగా బి.విజయభాస్కర్, ఇ.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలుగా జె.హరికృష్ణ, జి.శ్రీనివాసులు, బి.రవి,కోశాధికారిగా ఇ.విశ్వనాథం,కమిటీ సభ్యులుగా సింహయ్య, సంబు రాఘవేందర్, సంబు శ్రీనివాసులు, నాగప్రసాద్, రాముని రాజు, చరణ్, బి. శ్రీనివాసులు, నాగరాజు, బాల్ శెట్టి, వెంకటేష్, బాలరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా పట్టణఆర్యవైశ్య సంఘంయూత్ అధ్యక్షుడిగా బి. రాజేంద్రప్రసాద్, జనరల్ సెక్రటరీగా పి.వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా భాను ప్రకాష్, కె.నరేష్ కుమార్, అడిషనల్ సెక్రటరీలుగా శివకుమార్, కిశోర్, కె.శివ, జాయింట్ సెక్రటరీలుగా డి. శివచరణ్, డి. కార్తిక్, కోశాధికారిగా ఎల్. నరేష్, కమిటీ సభ్యులుగా ఎం. సాయివిక్రమ్, రవిప్రకాష్,సంతోష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులందరికీ పట్టణ అధ్యక్షుడు మహేష్ శాలువాలతో సన్మానం చేశారు. మహిళలు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అధ్యక్షుడిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమం జిల్లా ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య, కోశాధికారి రమేష్, అడిషనల్ సెక్రటరీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ బి.వెంకటేష్, పెబ్బేరు మండల ఇన్చార్జి గుబ్బ సింహయ్యల సమక్షంలో నిర్వహించారు.

## ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ దాడిని స్వాగతిస్తున్నాం..

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతం చేయాల్సిందే
- ఆపరేషన్ సింధూర్ విషయంలో ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలి
- మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్ టౌన్, మే7ప్రభాతవార్త :** పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా బుధవారం తెల్లవారుజామున భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్‌తో పాటు పిఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై భారత వాయిసేన దళాలు దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రమూకలను తుద ముట్టించడాన్ని స్వాగతిస్తున్నామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని అంతం చేయాల్సిందేనని, ఉగ్రవాద నిర్మూలనలో భారత ప్రభుత్వానికి వంద శాతం మద్దతు పలుకుతున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ పార్టీ కాంగ్రెస్ నాయకులు మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు జాతీయ జెండాను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో భారత రక్షణ దళాలు ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి, వాటిని అంతం చేయడాన్ని స్వాగతిస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు అనుకూలంగా జై జవాన్ జై భారత్ అంటూ నినాదాలు చేస్తూసంబరాలు చేసుకున్నారు.ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అంతం చేసేంతవరకు దీన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి రైస్ మిల్లు 5000 బస్తాల దొడ్డు వడ్లు ఖచ్చితంగా దించుకోవాలి

-అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



రైస్ మిల్లుల్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్, మే 7 ప్రభాతవార్త:** ప్రతి రైస్ మిల్లు 5000 బస్తాల దొడ్డు వడ్లు ఖచ్చితంగా దించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు.బుధవారం వనపర్తి మండలంలోని చిట్యాల గోదాము, చీమనగుంట పల్లిలోని స్వామి రైస్ మిల్, నాగవరంలోని పవనపుత్ర రైస్ మిల్లుల్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లుకు దొడ్డు వడ్లు వస్తె దింపుకోమని పక్కన పెట్టడానికి వీలు లేదని ఖచ్చితంగా ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు బియ్యం దించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వచ్చినలారీలను త్వరగా అన్లోడ్ చేసే విధంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెట్టాలని ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, మే 7 ప్రభాతవార్త :** విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులకు ఉచిత కిట్‌లను పంపిణీ చేశారు. హాకీ స్టిక్స్, వాలి బాల్, చెస్, కిక్ బాక్సింగ్ వంటి క్రీడా కిట్లు పంపిణీ చేశారు. మే ఒకటి నుంచి జూన్ 6వరకు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణశిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వనపర్తి, ఆత్మకూరు, పెబ్బేరు, ఇతర మండలాల్లో నిర్వహించే శిక్షణ శిబిరాలకు 14 సంవత్సరాలలోపు వయస్సు ఉండి ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. శిబిరాలకు రానున్న విద్యార్థులకు ఇంకా అవకాశాలు ఉన్నాయని,తమకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని సుశిక్షితులైన శిక్షకుల ద్వారా ఉచితశిక్షణ పొందవచ్చన్నారు. విద్యార్థులు విద్యతో పాటుక్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని తెలియజేశారు. శిక్షణ శిబిరంలో చేరడానికి యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, 94404 89057 లేదా 9885851813 నెంబరు కు ఫోన్ చేయవచ్చు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.

## 8న ఇందిరాపార్క్‌లో జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయండి

■ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి



కరపత్రాలు విడుదల చేసిన దృశ్యం

**నారాయణపేట టౌన్, మే 7 ప్రభాతవార్త:** నేడు దేశంలో మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకు వస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన బిల్లు ను రద్దుచేసి, రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలనే డిమాండ్‌తో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా 2025 మే8న ఇందిరా పార్క్‌లో జరిగే రైతాంగ ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘంనారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో కరపత్రాలను విడుదల చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి మాట్లాడుతూ నేడు దేశం వ్యవసాయం వ్యవసాయ కూలీలు రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇస్తూ దానికి భిన్నంగా వ్యవసాయ కార్పొరేట్ నల్ల చట్టాలను తీసుకువచ్చి భారతదేశ రైతాంగాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. కార్పొరేట్ నల్ల చట్టాల అరద్దుకై ప్రపంచం కనివిని ఎరగని రీతిలో దేశ రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ ఆ సందర్భంలో అనేకమంది రైతులు అశువులు బాసిన లెక్కచేయకుండా పోరాటం నిర్వహించటం మూలంగా సాక్షాత్తు దేశ ప్రధాని రైతాంగానికి క్షమాపణ చెప్తూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించారు. మళ్లీ కార్పొరేట్ అనుకూలమైన విధానాలను పరంబిస్తూ సంక్షోభంలో రైతాంగాన్ని గట్టెక్కించే ప్రయత్నాలు చేయకుండా దేశ రైతాంగాన్ని నష్టపరిచే నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన బిల్లును ప్రభుత్వం సంఖ్యాబలంతో ఆమోదించుకోవడం జరిగింది.ఇది అమల్లోకి వస్తే రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లు తుందని రైతులు మొత్తం వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలకు ఆశ్రయించడం జరుగుతుందన్నారు. ఇదే కొనసాగితే దేశం ఆహార సంక్షోభంలో కూరుకుపోతుందని హెచ్చరించారు. మార్కెట్ బిల్లునురద్దు చేసి రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలగ్యారంటీ చట్టం చేయాలన్నారు. రైతాంగం అధిక మొత్తంలో పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, ప్రశాంత్,నారాయణ, అరుణోదయ, జిల్లా కార్యదర్శి అంజి,సాయికుమార్,నర్సింలు, గణేష్, బాలు, ఎం.హనుమంతు, రాము, లక్ష్మయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని, రేజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని,లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. తేమ శాతం రాగానే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకట్‌రాములు, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## నిర్దేశించిన టార్గెట్లను గడువులోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాలకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్ళీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండ రాదని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, డీపీఎంలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్

### గద్వాల పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ



**గద్వాల, మే7,ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ సంయుక్తంగా మెరుపు దాడులు చేప ట్టాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటూ పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వం సం చేశాయి. ఈ సందర్భంగా జోగు లాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం నందు బిజెపి ఏబీవీపీ ఆర్ఎస్ఎస్, ఆధ్వర్యంలో భారత సైన్య విజయో త్సవ ర్యాలీ పట్టణం నందు గాంధీ చౌక్ నుండి కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, బిజెపి నాయకులు బండల వెంకట్రా ముడు, త్యాగరాజు, ఆర్ఎస్ఎస్ నాయకులు గోపాలరావుఎగ్బోటే , చాగాపురం ప్రదీప్ కుమార్, కరేంద్రనాథ్ సీనియర్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

### పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడితో..

## దేశవ్యాప్తంగా ప్రజల హర్షద్వానాలు

**ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతిస్తున్నాం : బీజేపీ రాజాపూర్ మండల అధ్యక్షులు కాటెపాగ ఆనంద్**

**రాజాపూర్, మే 7 ప్రభాతవార్త :** పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడులలో 100కు పైగా తీవ్రవాదులు హతమయ్యారని లష్కరేతోయ్ బా, జైషే మహమ్మద్‌కు సంబంధించిన ఉగ్రవాద స్థావరాలను భారత వైమానిక దాడులతో నేలమట్టం చేశాయని దీంతో భారతదేశ వ్యాప్తంగా ప్రజలు పహల్గాంకు ప్రతీకార చర్యగా ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులను హతమార్చడం ద్వారా భారతదేశ వ్యాప్తంగా ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారని బిజెపి అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ అన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతిస్తున్నామని పహల్గాంలో సామాన్య ప్రజల పైన ఉగ్రవాదులు చేసిన దాడికి, పుల్వామా దాడికి, ప్రతీకార చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలపైన భారత సైన్యం చేసిన దాడి అభినందనీయమన్నారు. ఇలాంటి సమయంలో పార్టీలకు అతీతంగా మన ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడాలని ఈ సందర్భంగా బీజేపీ రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ పేర్కొన్నారు.

## భారతీయులంతా సంఘటితం అవ్వాలి

- ఉగ్రవాద దాడికి ప్రతీకార చర్యగా ఆపరేషన్ సింధూర్
- ఆపరేషన్ సింధూర్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలి
- భారత త్రివిధ దళాల సైనికులకు అభినందనలు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 7 ప్రభాతవార్త:** దేశ భద్రతను దృష్టిలో ఉంచుకొని భారతీయులంతా సంఘటితం అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను బుధవారం భారత సైనిక దళం ఆపరేషన్ సిందూర్ పేర మెరుపు దాడి చేసి, పహాల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతమాత నుదుటిన చెరగని సింధూరంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.కేవలం 25నిమిషాల్లో 25మిస్సయిల్స్‌ను ప్రయోగించి ఉగ్రవాద స్థావరాలను నామ రూపాలు లేకుండా చేయడం గర్వకారణమన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాల సైనికులకు, ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## భారత సైన్యం దేశ ప్రజలను తలెత్తుకునేలా చేసింది

- బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ




మాట్లాడుతున్న నాగూరావు నామోజీ

**నారాయణపేట టౌన్, మే7 ప్రభాతవార్త:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపి నేలమట్టం చేయడం భారత సైన్యం దేశ ప్రజలను తలించుకునేలా చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతికారంగా భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై క్షిపన్ని దాడులు జరిపి నేలమట్టం చేసిందన్నారు. భారత భద్రత బలగాలు పాకిస్తాన్ నుంచి ప్రతికార చర్యలకు తావు లేకుండా జాగ్రత్తగా ఆపరేషన్ చేసిందన్నారు.జమ్మూ కాశ్మీర్లో 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు భారత్ బుద్ధి చెప్పిందన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం పివోకే, పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలను టార్గెట్‌గా చేసుకుని దాడి చేసిందన్నారు. పహల్గామ్ దాడుల్లో నేవి అధికారి వినయ్‌ను టెర్రరిస్టు హతమార్చిన సమయంలో మృతదేహం దగ్గర అతని భార్య ఏడుస్తున్న దృశ్యం అందర్నీ కలిసి వేసిందన్నారు. దాడుల్లో అమాయకుల ప్రాణాలు కోల్పోయారన్నారు. టెర్రరిస్టులు హిందుత్వాన్ని టార్గెట్ చేసి మతం అడిగి మరీ చంపిన వారి వైఖరికి జవాబుగా హిందుత్వ ప్రతీకారంగా, మహిళల సింధూరాన్ని గుర్తుచేసేలా ఈ దాడులకు ఆపరేషన్ సింధూర అన్నారన్నారు. భారత్ కు యుద్ధం చేసే ఆలోచన లేదన్నారు. అమాయకులను చంపిన టెర్రరిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్‌కుమార్, వెంకటయ్యతోబాటు తదితరులు ఉన్నారు.

## ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

**మక్తల్, మే7 ప్రభాతవార్త:** సంసారం విషయంలో భర్త మందలించడంతో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మక్తల్ మండలంలోనిజక్లేర్‌లో చోటుచేసుకుంది.మక్తల్ ఎస్ఐ వై.భాగ్య లక్ష్మిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ మండలంలోని జక్లేర్‌కు చెందిన కొంకలి జయమ్మ(34) ఈనెల 6న పొలం వద్దకు వెళ్లగా, భర్త శివ సంసారం విషయంలో మందలించాడు. దీంతో క్షణికావేశానికి లోనైన జయమ్మ అక్కడే ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు కృష్ణ ఫిర్యాదు మేరకుకేసునమోదు చేసుకొనిదర్యాప్తు చేపట్టినట్లుఎస్సై తెలిపారు.

# ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

- భూ భారతి నూతన ఆర్‌ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



రెవెన్యూ సదస్సులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే7 ప్రభాతవార్త :** భూ భారతి నూతన ఆర్‌ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూసమస్యలు పరిష్కారం కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మూసాపేట్ మండలం పైలెట్ ప్రాజెక్ట్‌గా పొల్కంపల్లి, సంకల్ మద్ది గ్రామాల్లో రైతు వేదికలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు, ప్రజలకు భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతుందని అన్నారు జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణలో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత దరఖాస్తులనమోదు ప్రక్రియ, ఆన్‌లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, ఛైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. మండలంలో ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కోరారు. తహశీల్దార్ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పేదలకు ఎక్కువ ఖర్చులు రానివ్వొద్దు

- మేస్త్రీలకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచన
- భట్టుపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్



భట్టుపల్లిలో కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్

**భూత్పూర్,మే 7,ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన పేదల ఇళ్ల నిర్మాణాలలో ఎక్కువ ఖర్చులు రానివ్వకుండా వీలైనంత వరకు తక్కువ ఖర్చులో నిర్మించి ఇవ్వాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు.బుధవారం భూత్పూర్ మండలం భట్టుపల్లి,వెల్కిచర్ల గ్రామాల్లో కలెక్టర్ బోయి పర్యటించి భట్టుపల్లి నిర్మాణాలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.గ్రామానికి 47ఇళ్లు మంజూరు కాగా,31ఇళ్లు గ్రౌండింగ్ అయ్యాయి.కలెక్టర్ నిర్మాణాలలో ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులను నిర్మాణాలకు అయ్యే ఖర్చును అడిగి తెల్సుకున్నారు.తక్కువ ఖర్చుతో నాణ్యమైన,పటిష్టమైన ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కూలీలు,మేస్త్రీలకు సూచించారు.గ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు నూతనంగా ఆర్టీఐ ఆక్టివిటీస్ ఫోరం భూత్పూర్ మండల అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి పూలమొక్కను బహుకరించి సత్కరించారు.అనంతరం పాఠశాల ఆవరణలో కలెక్టర్ ఇతర నాయకులు మొక్కలు నాటారు.అనంతరం కలెక్టర్ వెల్కిచర్లలో వరికొనుగోలు కేంద్రాన్ని సంరద్శించి వివరాలు అడిగి తెల్సుకున్నారు.వరికొనుగోలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు.నిర్ణిత తేమ శాతం,నాణ్యతప్రమాణాలప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులను కోరారు.కలెక్టర్ విజయేంద్రబోయి వెంట మండల తహశిల్దార్ జయలక్ష్మి,మండల స్పెషలాఫీసర్ వేణుగోపాల్,ఎంపీడీఓ ప్రభాకర్‌చారి,హౌసింగ్ అధికారిణిపుష్పలత,ఆర్ఐవెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి,రఘుపతిరెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి ఉన్నారు.



భట్టుపల్లిలో కలెక్టర్‌కు పూలమొక్కను అందిస్తు స్వాగతం పలుకుతున్న భూపతిరెడ్డి



వెల్కిచర్లలో వరికొనుగోలు కేంద్రాన్ని తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్

# సజావుగా కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు

- రెవెన్యూ సదస్సును సందర్శించి ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్



పోల్కే పహాడ్ గ్రామంలో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ మే 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం (ఆర్.ఒ.ఆర్ యాక్టు) 2025లో భాగంగా వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుండి భూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోపాల్‌పేట మండలంలోని పోల్కేపహాడ్, చాకలిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పోల్కే పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలు తీసుకొని రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారికి నిర్ణిత ప్రొఫార్మలో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు. దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్ఒఆర్ రిజిస్టరు, పహాని రికార్డులు, చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నారు. సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని పోల్కేపహాడ్ గ్రామంలో బుధవారం నాడు 44 దరఖాస్తులు, చాకలిపల్లి గ్రామం నుండి 29 వెరసి 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీఈవోలుగా ఎదగాలి

### రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 7 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయ విద్యార్థులు ఐటీ కంపెనీలకు సీఈవోలుగా ఎదగాలని రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు ఆకాంక్షించారు. పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏ విభాగంలో ద్వితీయ సంవత్సర సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలో పేరెన్నికగన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలకు సీఈవోలుగా చేసిన వాళ్లందరూ ఎంబీఏ చేసిన వాళ్లే. కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ స్కిల్స్ పెంపొందించుకుంటే ఎంబీఏ విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోర్సు ప్రారంభంలోనే ఉన్నత విద్య చదవడానికి ఒక నిర్ధి ప్రణాళికతో చదవాలని అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విభాగాధిపతి డా. జావేద్ ఖాన్, డా. అర్జున్ కుమార్, డా. నాగసుధ, డా. అరుంధతి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**మహబూబ్‌నగర్, మే 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చింది ఎన్నికై ఏడాదిన్నర గడచి పోయినా ఈనాటికి వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని డిటిఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులకు రావలసిన డిఏలు, ఎ ఆర్సి గూర్చి ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా కేవలం ఒకటి రెండు పర్యాయాలు నామమాత్రపు మీటింగ్లు పెట్టి సంఘలనాయకులతో మాట్లాడడంతోనేసరిపోయింది. తమకు రావలసిన డిఏలు పిఆర్సి వస్తాయని ఉద్యోగులు ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి తన దగ్గర ఏమీ లేవు అని నన్ను కోసిన ఏమి దొరకదని మాట్లాడడం చాలా శోచనీయమన్నారు.ఉద్యోగుల హక్కుల పట్లవాటిని కాలరాసే విధానం సరైనది కాదన్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే ఉద్యోగులందరూ ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు ఏఏ విధమైన ఆటంకాలు సృష్టించకుండా వెంటనే డిఏ,పిఆర్సి, వైద్య బిల్లులు, జిపిఎఫ్ బిల్లులు మొదలగునవి వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించనిపక్షంలో రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరు సమ్మెబాట పట్టాల్సి వస్తుందని టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్స్,వామన్ కుమార్,గోవర్ధన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా అథ్లెటిక్స్ దినోత్సవం

**మక్తల్, మే7 ప్రభాతవార్త:** ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మక్తల్ పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి మక్తల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అథ్లెటిక్స్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కోచ్‌లు రాఘవేందర్, రమేష్ కుమార్, భీమ్‌రెడ్డి, క్రీడాకారులుమధుప్రియ, మహేశ్వరి, గౌతమ్, వెంకటేష్, సమత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, మే 7 ప్రభాతవార్త:** అక్రమ ఇసుకను తరలిస్తుండగా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్ నెంబర్ టీజీ 38 టి 0692 ట్రాలీ టీజీ 38 టి 0694 నంబర్ గల ట్రాక్టర్ లో డ్రైవర్ దశరథ్ నాయక్ నారాయణపేట మండలం పేరపళ్ళ తాండకు చెందిన వ్యక్తి అక్రమంగా ఇసుక ను దామరగిద్ద వైపు తరలిస్తుంటే దామరగిద్ద పోలీసులు సమాచారం తెలుసుకున్న పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దామరగిద్ద తాండ చెందిన ఓనర్ బుజ్జిబాయ్, డ్రైవర్ దశరథ్ నాయక్‌లపై ట్రైనీ ఎస్సై మహేశ్వరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రాజీవ్ యువ వికాసంపై ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల, మే7 ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా మైనా ర్టీలకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రాజీవ్ యువవికాసం స్కీం కోసం దరఖాస్తులు చేసుకున్న 46 మంది 46 మంది మైనారిటీలు హాజరైనట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ వివరించారు. ఇంటర్వ్యూలకు ఎంపీడీఓ మోహన్ లాల్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, టిజిజివి బ్రాంచ్ ఉప్పునుంతల, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ అచ్చంపేట బ్యాంక్ అధికారులు హాజరైనట్లు ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు. నేడు గురువారం ఉదయం 10.30 గం.లకుఎస్టీ కార్పొరేషన్‌కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ, యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

## పెండింగ్ బిల్లుల కోసం వినతి

**ధన్వాడ, మే 7 ప్రభాతవార్త :** ధన్వాడలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ఇప్పటికి రెండేళ్లు గడుస్తున్నా అట్టి డబ్బులు ఇప్పటికి రాలేదని అందుకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ బుధవారం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ధన్వాడలో అంజన్న సిమెంట్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేసి అభివృద్ధి ప్రదాతగా నిలిచారని. కానీ ప్రభుత్వం ఇప్పటికి బిల్లులు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని వికలాంగుల సంగం నాయకులు కోరారు. కెంచె రంగయ్య, పెంటప్ప, అశ్విని లక్ష్మయ్య, నీలప్ప వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.